క్రిస్మస్ పండుగ నేపథ్యంలో బుధవారం సికింద్రాబాద్, మెట్టుగూడలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. తార్నాక నుంచి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో పలువురు వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ప్రేమ వేధింపులు.. యువతి ఆత్మహత్య

నిందితుడిని శిక్షించాలంటూ మృతురాలి కుటుంబ సభ్యుల నిరసన

జవహర్‌నగర్, డిసెంబర్ 25: ప్రేమపేరుతో యువకుడి వేధింపులకు మనస్తాపం చెందిన ఓ యువతి యాసిడ్‌తాగి తనువు చాలించింది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. కుషాయిగూడ ఏసీపీ మహేశ్‌కుమార్, జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడ పరిధి, న్యూ భవానీనగర్‌లో పొనగంటి తానేశ్.. భార్య పద్మ, కుమార్తె పూర్ణిమ, కుమారుడితో కలిసి నివసిస్తున్నారు. తల్లిదండ్రులు కూలీపని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పూర్ణిమ(19) ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 24న కళాశాల వెళ్లి ఇంటికి వచ్చిన పూర్ణిమ పిల్లలకు ట్యూషన్ చెబుతున్న క్రమంలోనే వాష్‌రూమ్‌కి వెళ్లి యాసిడ్ తాగి ఇంట్లో పడుకుంది. యాసిడ్ తాగానని పిల్లలకు చెప్పడంతో వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే స్థానిక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా... చికిత్స పొందుతూ పూర్ణిమ మృతి చెందింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు మొదట యువతి యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదు చేశారు... పోలీసుల విచారణలో భాగంగా ఓ యువకుడి వేధింపులతోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పొనుగంటి పూర్ణిమ(ఫైల్)

నిందితుడిని అరెస్ట్ చేయాలి..

పూర్ణిమను వేధింపులకు గురిచేసిన నిఖిల్ అనే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని యువతి కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ముందు నిరసనకు దిగారు. నిఖిల్‌ను కఠినంగా శిక్షించాలని... మా కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సమాజంలో తమ బిడ్డకు జరిగిన అన్యాయం... మరే ఆడపిల్లకు జరగవద్దని... ఇలాంటి నిందితుడికి సరైన శిక్షను విధించాలని వారు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఏసీపీ మహేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ వచ్చి యువతి కుటుంబసభ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. నిందితుడిని పట్టుకునేందుకు 4 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

మృతురాలి బంధువులతో మాట్లాడుతున్న ఏసీపీ మహేశ్‌కుమార్..

న్యాయం చేయాలంటూ పోలీస్‌స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న కుటుంబసభ్యులు, బంధువులు

రావు పామ్ గనమాముల జీవిత సాఫల్య పురస్కారాలు..

రావు పామ్ గనమాముల ఫౌండేషన్ , నేషనల్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఓ క్షత్రీయ హోటల్‌లో రావు పామ్ గనమాముల జీవిత సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ప్రముఖ భూగోళ శాస్త్రవేత్త విజయ్‌కుమార్ చాగంటి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త బ్రహ్మశ్రీ మల్ల ప్రగడ శ్రీమన్నారాయణమూర్తిలకు రావు పామ్ గనమాముల జీవిత సాఫల్య పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహిత డాక్టర్ వరప్రసాద్‌రెడ్డి, సాహితీవేత్త వోలేటి పార్వతీశం, డాక్టర్ అక్కిరాజు సుందరరామకృష్ణ, రాధాకృష్ణ, మాశర్మ, తదితరులు పాల్గొన్నారు. - రవీంద్రభారతి, డిసెంబర్ 25

బైక్ ఢీకొని మహిళ మృతి

కాచిగూడ, డిసెంబర్ 25: ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ వివరాల ప్రకారం.. ఏపీ, సత్యసాయి జిల్లాకు చెందిన బాలెనాయక్ భార్య సాలెబాయి(48) భిక్షాటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. బుధవారం బర్కత్‌పుర రాఘవేంద్ర టిఫిన్స్ సమీపంలో రోడ్డు దాటుతుండగా అదే సమయంలో వేగంగా వచ్చిన బైక్(టీఎస్ 08 జెడ్ 0586) ఆమెను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు ఆమెను ఉస్మానియా దవాఖానకు తరలించగా...చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి..

కాచిగూడ, డిసెంబర్ 25: పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి(55) బుధవారం ఉందానగర్-జూకల్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొన్నది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతిడి ఒంటిపై నీలి రంగు చొక్కా, బుడిద రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.6 ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్: 8712658584లో సంప్రదించాలని కోరారు.

ఇంటికి ఆలస్యంగా వస్తుందంటూ

యువతిపై అసత్య ప్రచారం

వ్యక్తిపై కేసు నమోదు

బంజారాహిల్స్, డిసెంబర్ 25: ఇంటికి ఆలస్యంగా వస్తోందంటూ పక్కింట్లో నివాసం ఉంటున్న యువతికి సంబంధించిన వీడియోలను వాట్సప్ గ్రూపులో షేర్ చేయడంతో పాటు అభ్యంతరకరంగా మాట్లాడుతున్న వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఎస్‌బీహెచ్ కాలనీలోని ఉదయ్ కిరణ్ అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్న యువతి(21) ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. కాగా.. అదే అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న బాలకృష్ణ అనే వ్యక్తి.. ఆ యువతి ఇంటికి ఆలస్యంగా వచ్చినప్పటివి రెండు సీసీ పుటేజీలు తీసి వాట్సప్ గ్రూపులో పెట్టాడు. అలాగే.. తప్పుడు కామెంట్స్ కూడా పెట్టాడు. రెండేళ్లుగా అపార్ట్‌మెంట్‌లో పలువురు మహిళల గురించి ఇదే రీతిలో తప్పుడు కామెంట్స్ పెట్టడంతోపాటు వారి క్యారెక్టర్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, తమ అనుమతి లేకుండా వీడియోలు తీసుకుని, వాటిని వాట్సప్ గ్రూపులో షేర్ చేయడం ద్వారా ప్రైవసీకి భంగం కలిగించడంతోపాటు ఇబ్బందికి గురిచేస్తున్నాడంటూ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

నేడు స్వర్ణగిరి ఆలయంలో విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం

సికింద్రాబాద్, డిసెంబర్ 25: భువనగిరి స్వర్ణగిరి దేవాలయంలో గురువారం విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం ఉందని శ్రీనృసింహ సేవా సమితి ట్రస్టు ఫౌండర్, ప్రెసిడెంట్ జీవన్‌జీ అనిరుధ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు స్వర్ణగిరి దేవస్థానం, మానేపల్లి గ్రూప్ చైర్మన్ రామారావు, మేనేజింగ్ డైరెక్టర్స్ మురళీకృష్ణ, గోపి సహకారంతో నృసింహ సేవా సమితి ద్వారా సామూహిక విష్ణు సహస్రనామా స్తోత్రం పారాయణము మధ్యాహ్నం 12:30 నుంచి సాయంత్రం 06:30 గంటల వరకు జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. నృసింహ సేవా సమితి అనిరుధ్ నేతృత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖమైన దేవాలయాల్లో 6800 సేవకులకు స్వామివారి సేవాభాగ్యం కల్పించినట్లు తెలిపారు.

డిప్యూటీ స్పీకర్ జయంతి వేడుకలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత డిప్యూటీ స్పీకర్ టీఎన్ సదాలక్ష్మి జయంతిని మాదిగ బంధుమిత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లోహియా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి, అనిల్‌కుమార్, సదానంద్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. - అబిడ్స్, డిసెంబర్ 25

క్రిస్మస్ వేడుకల్లో గడ్డం ప్రసాద్

బండ్లగూడ, డిసెంబర్ 25: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. బండ్లగూడలోని పేనియల్ గాస్పెల్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనను సన్మానించారు. అనంతరం పాస్టర్లతో కలిసి కేక్‌కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ నుంచి గంజాయి రవాణా

మహిళ తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

14 కిలోలు స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ): ఏపీ నుంచి నగరానికి గంజాయి రవాణా చేస్తున్న ముఠా గుట్టును ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఒక మహిళతో పాటు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.4.01లక్షల విలువ చేసే 14కిలోల గంజాయి, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ కథనం ప్రకారం.. ఏపీలోని అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ప్రాంతానికి చెందిన చెల్లూరి నాగ వెంకట కృష్ణవేణి అలియాస్ దేవి, అదే ప్రాంతానికి చెందిన అడ్డూరి ప్రసాద్, కిమిడి ప్రశాంత్‌లు స్థానికంగా గంజాయిని కిలో రూ.5000చొప్పున కొనుగోలు చేసి నగరానికి తరలించి ఇక్కడ రూ.కిలో 12000చొప్పున విక్రయిస్తున్నారు. వీరికి విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ముతెం ప్రసాద్ గంజాయి సరఫరా చేస్తాడు. ఇదిలా ఉండగా.. మహారాష్ట్రకు చెందిన త్రిభువన్ గోపాల్ అనే వ్యక్తి సూచన మేరకు ఈనెల 24న కృష్ణవేణి, అడ్డూరి ప్రసాద్, ప్రశాంత్‌లు కలిసి ముతెం ప్రసాద్ వద్ద 14కిలోల గంజాయి కొనుగోలు చేసి, నగరానికి తీసుకురావడానికి నర్సీపట్నంలో బస్సు ఎక్కారు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని లగేజ్ బ్యాగ్‌లో పెట్టారు. అయితే మధ్యలో పోలీసుల తనిఖీలు ఉంటాయేమో అనే భయంతో చౌటుప్పల్ వద్దకు రాగానే బస్సుదిగి గోపాల్ సూచన కోసం నిరీక్షిస్తున్నారు. అప్పటికే సమాచారం అందుకున్న ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4.01 లక్షల విలువ చేసే 14కిలోల గంజాయి, 3సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును చౌటుప్పల్ పోలీసులకు అప్పగించారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client Mr.Mohammed Mashiuddin Ahmed, has entered into an agreement of sale for puschase of House bearing G.P. No. 4-1/17, on Plot Nos.11&12 in Survey No. 96/13, admeasuring 666.00 Sq.yards or 556.77 Sq.Mts., comprising of Ground Floor, First Floor & Second Floor, with a total plinth area of 6600 Sq.Feets (Ground Floor admeasuring 2200 Sq.Feets, First Floor admeasuring 2200 Sq.Feets and Second Floor admeasuring 2200 Sq.Feets),Situated at"Sun City" Bandlaguda Jagir Village,Gandipet mandal, Ranga Reddy District,Telangana State and accordingly paid an advance amount, in process of obtaining registered sale deed. The general public is further informed that if any persons are having any right/interest over the said property, they may contact the undersigned address withall relevantdocuments to suffice their interest over the property within 10 days from the date of publication. If no objection is received within the prescribed time, it will be treated as clear and marketable. Thereafter, my client will proceed with the balance transaction.

S. VENKATESHWARLU
M.Com.,LLB.
ADVOCATE
2-3-512/8/111, Chenna Reddy Nagar,Amberpet, Hyd - 13,
Cell: 9849369366

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల చైర్మన్ పరమేశ్వరి, తదితరులు

3న సావిత్రి బాయి పూలే జయంతి

ఉత్సవ కమిటీ చైర్మన్ పరమేశ్వరి వెల్లడి

రవీంద్రభారతి, డిసెంబర్ 25 : సామాజిక ఉద్యమకారుని సావిత్రిబాయిపూలే జయంతిని జనవరి 3న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు సావిత్రిబాయిపూలే ఉత్సవ కమిటీ చైర్మన్ పరమేశ్వరి వెల్లడించారు. ఈమేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉత్సవ కమిటీ పోస్టర్‌ను హైకోర్టు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌బీఎఫ్ చైర్మన్ మీనుగ గోపి బోయ, మాదారం మంజుల, గగనం వెంకస్వామి, సరస్వతి, అలివేలుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పరమేశ్వరి మాట్లాడుతూ.. సావిత్రిబాయిపూలేకు భారతరత్న ఇవ్వాలని, జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. సామాజిక ఉద్యమ మహిళా ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఇవ్వాలన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆమె కోరారు. పాఠశాల్లోని బాలికలకు ఆర్గానిక్ న్యాప్కిన్లను ఉచితంగా అందజేయాలని, రాష్ట్రంలో పర్యావరణ నియంత్రణకు ఆర్గానిక్ బ్యాగ్స్‌ను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని మహిళా మంత్రులు కొండ సురేఖ, సీతక్కలకు విజ్ఞప్తి చేశారు.

నడిరోడ్డుపై రేప్ చేయిస్తా..

ట్రీట్‌మెంట్ డబ్బులు అడిగినందుకు స్కిన్ కేర్ క్లినిక్‌లో మహిళ వీరంగం.. వైద్యురాలితో పాటు సిబ్బందిపై దాడి..

బంజారాహిల్స్, డిసెంబర్ 25: తన కుమార్తె అందంగా కనిపించాలని గత కొంతకాలంగా బ్యూటీ క్లినిక్‌లో ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్న మహిళ.. ట్రీట్‌మెంట్ డబ్బులు అడిగే సరికి క్లినిక్‌లో పనిచేస్తున్న సిబ్బందిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో పాటు రేప్ చేయిస్తానంటూ బెదిరింపులకు దిగింది. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 1లోని సీవీఆర్ చానల్ పక్కన వీవీసీ పార్క్ కాంప్లెక్స్‌లో ఉన్న డా. జమునా పాయ్ స్కిన్ ల్యాబ్‌లో కొంత కాలంగా తన్వీర్ తబస్సుమ్ అనే యువతి అందంగా కనిపించేందుకు పీల్ ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది. జనవరిలో తన కుమార్తెకు పెళ్లి కుదిరిందని ఆమె తల్లి పర్వీన్ బేగం వచ్చి ఫీజు గురించి మాట్లాడింది. మొత్తం ప్యాకేజ్ రూ.2.19 లక్షలు అవుతుందని, ట్రీట్‌మెంట్ చేసే విధానాన్ని వివరించగా అందుకు ఆమె అంగీకరించారు. అడ్వాన్స్‌గా రూ.1లక్ష చెల్లించి.. ట్రీట్‌మెంట్ ముగిసేలోగా మిగిలిన డబ్బు చెల్లిస్తానని చెప్పింది. దీంతో ట్రీట్‌మెంట్ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈ నెల 23న సాయంత్రం తన్వీర్ తబస్సుమ్ వచ్చి ట్రీట్‌మెంట్ చేయించుకుంది. ఒకటి రెండు సెషన్స్ పూర్తయితే ట్రీట్‌మెంట్ పూర్తవుతుందని మిగిలిన డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో తాను డబ్బులు తీసుకువస్తానంటూ తల్లి పర్వీన్ బేగం బయటకు వెళ్లింది.

సుమారు రెండు గంటలు గడిచినా ఆమె తిరిగి రాకపోవడంతో క్లినిక్ సిబ్బంది అమెకు ఫోన్లు చేశారు. సుమారు 10 నుంచి 15 సార్లు కాల్ చేసినా స్పందించలేదు. కాగా, రెండు గంటల తర్వాత క్లినిక్‌కు వచ్చిన పర్వీన్‌బేగం అత్యంత జుగుప్సాకరమైన బాషను ఉపయోగిస్తూ మహిళా వైద్యులను, సిబ్బందిని బూతులు తిట్టడం ప్రారంభించింది. నా గురించి మీకు తెలియదు.. ఇప్పుడే కాల్ చేసి మగవాళ్లను పిలిపించి నడిరోడ్డుపై రేప్ చేయిస్తా.. అంటూ వీరంగం వేయడంతోపాటు అడ్డుకునేందుకు యత్నించిన సిబ్బందిపై దాడి చేసింది. అంతటితో ఆగకుండా టేబుల్ గ్లాస్‌ను పగలగొట్టింది. అద్దాన్ని చేతిలో ఆయుధంలా పట్టుకుని చంపేస్తానంటూ బెదిరించడంతో పాటు అడ్డుకునేందుకు వచ్చిన క్లినిక్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న చెన్నయికి చెందిన వైద్యురాలిపై దాడిచేసి మూడో ఫ్లోర్ నుంచి కిందకు తోసేస్తానంటూ లాగింది. దీంతో క్లినిక్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది, వైద్యులు పరుగులు తీశారు. సుమారు అరగంట పాటు క్లినిక్‌లో వీరంగం సృష్టించిన పర్వీన్‌బేగం, ఆమె కుమార్తె తబస్సుమ్‌తో కలిసి వెళ్లిపోయారు. ఈ ఘటనతో షాక్‌కు గురయిన క్లినిక్ ఇన్‌చార్జి మంగళవారం రాత్రి జూబ్లీహి ల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితురాలు పర్వీన్‌బేగం మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మన సినిమా ఫస్ట్ రీల్ ఆవిష్కరణ



మన సినిమా ఫస్ట్ రీల్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్

చిక్కడపల్లి,డిసెంబర్ 25 : హైదరాబాద్ బుక్ ఫెయిర్ బోయి విజయభారతి వేదికపై రచయిత రెంటాల జయదేవ రాసిన పాతికేళ్ల సినీ పరిశోధన 'మన సినిమా ఫస్ట్ రీల్' పై పరిచయ గోష్ఠిగా నిర్వహించారు. ఎమెస్కో పబ్లిషర్ అధినేత విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు సినిమా మొదటి రోజుల గురించి రాసిన పరిశోధనాత్మ పుస్తకం ఇది అన్నారు. తెలంగాణ భాషా- సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. రచయిత రెంటాల జయదేవ ఈ పుస్తకాన్ని అథారిటివ్‌గా, అథెంటిక్ , అక్యూరేట్ గా రాశారని అన్నారు. ఈ సమావేశంలో ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్య, చంద్ర శేఖర్‌రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర రావు, దశరథ్, కృష్ణారెడ్డి, సాంబశివరావు, బుక్ ఫెయిర్ అధ్యక్ష, కార్యదర్శులు యాకుబ్, ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సూరిబాబు, తదితరలు పాల్గొన్నారు.

'విరాట్' నవల నన్ను ప్రభావితం చేసింది..

బుక్ ఫెయిర్ వేదికగా జరుగుతున్న పుస్తక స్ఫూర్తి కార్యక్రమానికి ఎమ్మెల్సీ, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పదో తరగతి దాకా పెద్దగా పుస్తకాలు చదవలేదని, 'విరాట్' నవల తనని బాగా ప్రభావితం చేసిందన్నారు. ఆ పుస్తకం చదివితే ఎంతో మంది రచయితలు గుర్తుకు వస్తారని తెలిపారు. సాహితీవేత్తలు ప్రసాద మూర్తి, ఆడెపు లక్ష్మీపతి, సీఏ ప్రసాద్, సుంద, తదితరులు పాల్గొన్నారు.

'రంగుపూల ముఖాలు' పుస్తకావిష్కరణ

పాలట్ట ప్రచురణలో వచ్చిన లేదాళ్ల రాజేశ్వర రావు రచించిన కవితా సంపుటి 'రంగు పూల ముఖాలు' పుస్తకావిష్కరణ తోపుడు బండి సాదిక్ వేదికపై జరిగింది. దీనిని ప్రముఖ కవి,రచయిత ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ రూప్ కుమార్ డబ్బికార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుటెంకి రవీంద్ర, బద్ది రాజు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

PLOT FOR SALE

★450 Square Yards, 45 Lakhs 45 Months Monthly (1) Lakh (0)% Interest, (0)% Down Payment, DTCP & RERA Approved Final Layout @ Shadnagar. 9949695027. NT-326927

EDUCATION

★Join Dr. Reddy's Foundation 2 Months Comprehensive CORE EMPLOYABILITY SKILLS Course with 100% PLACEMENT ASSURANCE Training. Contact: 7337466650. NT-1702

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price. NT-337353

CHANGE OF NAME

★I, *RASHMI SINGHI*, D/o. Jai Singh Jain, R/o. H.No. 8-36-A, Plot No. 5, Lila Niketan, Anand Naidu Layout, Pragathi Nagar, Nizampet, Telangana-500 090 have Changed My Name to *RASHMI JAIN SINGHI* for all future purposes. NT-337715

★I, GATTOJI SHIREESHA, D/o. Gattoji Sainath, R/o. SJ Villa, Plot No. 45, Nandhini Nagar, Boduppal, Hyderabad-39. Changed My Name as SHIREEN. NT-337355

CHANGE OF NAME

★I, YASMEEN ANSARI, W/o. Nusrath Ali Khaja Ahmed, R/o. 9-4-116/8, Bal Reddy Nagar Colony, Hyderabad-8, TG, has Changed My Name from YASMEEN to YASMEEN ANSARI. NT-36183

పోయినది

★నేను, శేహ్రాబాను, ఆధార్ కార్డ్ నెం: 3803 2343 1914, D/o. సఫీదిన్, వయస్సు: సుమారు 63 సంవత్సరాలు, నివాసం: Flat No. 201, P.No. 1/F, No. 201/TF, 3rd Floor, Silver Spring House Colony, Trimulgherry, Secunderabad, Telangana-500 015, డాక్యుమెంట్ నెం. 504/2009, తేది: 07/03/2019 వద్ద నమోదు చేయబడినది. బోయిన్‌పల్లి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, Original Sale Deed ఆస్తి పత్రాన్ని ఎవరైనా కనుగొంటే, దయచేసి నన్ను ఫోన్ నెం: 9885052651 ద్వారా లేదా పైన ఇవ్వబడిన చిరునామా ద్వారా నైనా సంప్రదించగలరు. NT-99394

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 5 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205